తులసీరావు ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ పూజలు



స్థానిక గౌరీపరమేశ్వరుల ఆలయంలో పూజలు చేస్తున్న బద్రినాథ్, పీవీ సురేష్ తదితరులు

మల్కాపురం : విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు ఆరోగ్యం మెరుగుపడాలని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పార్టీ నాయకులు వివిధ ఆలయాల్లో పూజలు చేశారు. దీనిలో భాగంగా 61వ వార్డు ఆర్‌కేపురం వద్ద శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రినాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు పీవీ సురేష్, 61,62,40 వార్డుల కార్పొరేటర్లు కొణతాల సుధ, బల్లా లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, దాడి సత్యనారాయణ, బూస అప్పలరెడ్డి, ఎన్వీ రమణ, నూకరెడ్డి, బాలు, సోనూ తదితరులు పాల్గొని ఆయన ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలని పూజలు చేశారు. అలాగే 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో స్థానిక జింక్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద పార్టీ వార్డు అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ 101 కొబ్బరికాయాలు కొట్టి పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ వార్డు ఇన్‌చార్జి రేవళ్ల సత్యనారాయణ, అమరావతి, గాలి సన్యాసిరావు, భూపతి, కృష్ణప్పరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

సింధియా: దుర్గానగర్‌లో వార్డు కు చెందిన సూరంపల్లి సంతోష్‌కుమార్, కందిపల్లి తులసికి సుమారు 2.4 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను ఆ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు శనివారం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాథ బాలలతో ఆటపాట

పెదగంట్యాడ: అనాథ బాలల్లో ఆనందోత్సాహాన్ని నింపారు హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్. స్ఫూర్తి అనాథాశ్రమం నుంచి సుమారు 70మంది చిన్నారులను శనివారం నడుపూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు తీసుకువచ్చి, ఆటపాటలతో ఉత్సాహపరిచారు.

న్యూ ఇయర్ సందడి



న్యూ ఇయర్ కేకుల అమ్మకాలు సాగిస్తున్న దృశ్యం

గోపాలపట్నం: నూతన సంవత్సరం సందర్భంగా గోపాలపట్నం, ఎన్ఏడీ ప్రాంతాలు సందడిగా మారాయి. ఇక్కడి చర్చిలు ప్రార్థనలు చేసేందుకు సన్నద్ధమయ్యాయి. దుకాణదారులు వినియోగదారులను ఆకట్టుకునేందుకు విద్యుద్దీపాలతో అలంకరించారు. కేక్‌లు, స్వీట్లు సిద్ధమయ్యాయి. పలు చోట్ల ఫుట్‌పాత్‌లపై కేకులతో అలంకరించారు. ఫ్లవర్ బొకేలు అందుబాటులో ఉంచారు. రంగవల్లులతో శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. అంతటా న్యూ ఇయర్ సందడి సంతరించుకుంది.

ఐఎన్‌టీయూసీ పాకెట్ డైరీ ఆవిష్కరణ



ఐఎన్‌టీయూసీ పాకెట్ డైరీని సంఘ సభ్యులకు అందిస్తున్న పీఎస్ఆర్ మూర్తి

సింధియా : హిందూస్తాన్ షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కేఎంజీ గణేష్ అధ్యక్షతన ఐఎన్‌టీయూసీ పాకెట్ డైరీ, ఇందిరా ప్రియదర్శిని సంక్షేమ సంఘం బహుమతిని షిప్‌యార్డ్ ఐఎన్‌టీయూసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పీఎస్ఆర్ మూర్తి చేతుల మీదుగా శనివారం సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బోస్, వెల్ఫేర్ అధ్యక్షుడు కె.అప్పలకొండ, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరావు, డీవీ రమణ, ఎస్.మాణిక్యాలరావు, ధనుంజయరావు, బి.సురేష్, వై.శ్రీనివాసరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న అన్నప్రసాద పథకానికి విరాళం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి ఎన్ఏడీ కొత్తరోడ్డు ప్రాంతానికి చెందిన కె.సంతోష్ లక్ష రూపాయలు అందజేశారు. ఈ విరాళాన్ని చెక్కురూపంలో సింహగిరిపై మే ఐ హెల్ప్‌యూ కేంద్రంలో ఏఈవో ఆనంద్‌కుమార్‌కు అందజేశారు. దేవస్థానం తరపున దాతకు అధికారులు స్వామివారి దర్శనాన్ని కల్పించి, ప్రసాదం అందజేశారు.



ఏఈవో ఆనంద్‌కుమార్‌కు చెక్కు అందిస్తున్న దాత సంతోష్

లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యానందరావు

మల్కాపురం : తమకు ఇవ్వాల్సిన సెలవు దినాల నగదు (లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్) తక్షణం షిప్‌యార్డ్ యాజమాన్యం చెల్లించాలని సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులు డిమాండ్ చేశారు. హిందుస్తాన్ షిప్‌యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్కాపురంలోని గ్రామమండలి వద్ద శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బి.సత్యానందరావు, జీఎస్ ఆనంద్‌కుమార్, బీవీఎస్‌పాత్రో, బీఆర్ బుగ్గారెడ్డి, ఎన్వీ రమణ, ఎస్.బాబురావురెడ్డి, వి.గోవిందరావు, పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల కన్వీనర్లతో ఆత్మీయ సమావేశం



61వ వార్డు కార్యక్రమంలో మాట్లాడుతున్న బద్రినాథ్ తదితరులు

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల పరిధిల్లో ఆయా వార్డుల సచివాలయాల కన్వీనర్లతో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు శనివారం ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. దీనిలో భాగంగా పార్టీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో మరిడిమాంబ కల్యాణ మండపం వద్ద జరిగిన ఆత్మీయ సమావేశంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రినాథ్, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ సచివాలయాల కన్వీనర్లుగా ఎన్నికైన వారిని అభినందించారు. పార్టీ నాయకులు పిలక రామ్మోహన్‌రెడ్డి, దాడి సత్యనారాయణ, నూకరెడ్డి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు. 58వ వార్డు పరిధిలో 58,59 వార్డుల కార్పొరేటర్లు గులిగిందల లావణ్య, పుర్రె పూర్ణశ్రీ యాదవ్ పాల్గొని కొత్తగా ఎన్నికైన సచివాలయాల కన్వీనర్లను అభినందించారు. ఆయా వార్డుల పార్టీ అధ్యక్షులు జి.కృష్ణ, పుర్రె సురేష్, సోమునాయుడు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మంత్రి అమర్‌ను కలిసిన నాయకులు



మంత్రి అమర్‌నాథ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నాయకులు

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శనివారం ఉదయం రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి శాలువా కప్పి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పార్టీ నగర కార్యదర్శి పీలా అనంత్‌కుమార్, 63వ వార్డు పార్టీ ఇన్‌చార్జి పిలక రామ్మోహన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పి.కన్నబాబు, ఐటీ విభాగం ప్రతినిధి కొల్లి నూకరెడ్డి, సీహెచ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాడిసి రమణమూర్తి యాదవ్ తదితరులు

మల్కాపురం : హిందుస్థాన్ షిప్‌యార్డ్ యాదవ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను షిప్‌యార్డ్ గుర్తింపు యూనియన్ నాయకుడు, యాదవ సంఘం ప్రతినిధి మాడిసి రమణమూర్తియాదవ్ శనివారం ఆవిష్కరించారు. సంస్థ ఆవరణలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయం వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. యాదవులంతా ఐక్యంగా ఉండాలన్నారు. యాదవ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. మన అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను తాను ఆవిష్కరించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉరుకూటి మురళీయాదవ్, జోగి రాజుయాదవ్, మొల్లి అప్పలరాజుయాదవ్, ఉరుకూటి 'సింహాచలంయాదవ్, చొప్ప చిరంజీవియాదవ్, గొంప చిన్నాజీయాదవ్, కోన నర్సింగ్‌రావుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడారి కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



ఆనంద్‌కుమార్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మల్కాపురం/గోపాలపట్నం : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పార్టీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఆనంద్‌కుమార్ తండ్రి, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తులసీరావు చికిత్స పొందుతున్న ఆసుపత్రి వద్దకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆనంద్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఆనంద్‌కుమార్‌ను ఓదార్చారు. పార్టీ సీనియర్ నాయకులు బొడ్డేటి ప్రసాద్, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.